



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 18 డిసెంబర్ 2025 పేజీలు 10




# ముగిసిన మూడో విడత పోలింగ్

- 86.22 శాతం పోలింగ్ నమోదు, ఓటెత్తిన పల్లె జనం
- అత్యధికంగా మంచాల మండలంలో 90.74 శాతం నమోదు
- 163 సర్పంచ్,1,448 వార్డు స్థానాలకు జరిగిన ఎన్నికలు
- ఆరు స్థానాలు పాలకవర్గంతో పాటు ఏకగ్రీవం, ఇవన్నీ తండ పంచాయతీలే
- కోర్టు కేసుతో ఆగిన నర్సంపల్లి పంచాయతీ ఎన్నిక








రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17) : జిల్లాలో మూడో దశ (చివరి విడత) పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. తెల్లవారు జామునుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కొనసాగింది. క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. అనంతరం 2 గంటల నుంచి ఓటు లెక్కింపు ప్రారంభించి సాయంత్రం ఫలితాలు ప్రకటించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ముందుగా వార్డు స్థానాలు, ఆ తర్వాత సర్పంచ్ ఓట్లు లెక్కించారు. సర్పంచ్ ఫలితాలను ప్రకటించిన అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక చేపట్టారు. మూడో విడతలో ఏడు మండలాల్లో 173 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 10 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 163 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ సమరంలో 549 మంది అభ్యర్థులు మిగతా 2లో

## శీతాకాల విడిది కోసం..
## హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము








**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 17):**ప్రతి ఏడాది శీతాకాల విడిది సందర్భంగా భారత రాష్ట్రపతి హైదరాబాద్‌ను సందర్శించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు విచ్చేశారు. ఆమె మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలో హకీంపేట విమానాశ్రయానికి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. ఈ పర్యటనలో సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస చేయనున్నారు. విమానాశ్రయంలో రాష్ట్రపతికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మిగతా 2లో

## మాడ్గుల మండలంలో ప్రశాంతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు

- ఆధ్యాంతం ఉత్కంఠగా సాగిన ఓట్ల లెక్కింపులో 23 జిపిలలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు, 6 జి.పిల్లో బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులతో పాటు ఒక జి.పిలో స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్‌లుగా గెలుపు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17): మాడ్గుల మండలంలో బుధవారం నిర్వహించిన గ్రామపంచాయతి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 34 గ్రామపంచాయతిలకు గాను నర్సంపల్లి జి.పి ఎన్నికను హైకోర్టు ఉత్తర్వులతో అధికారులు నిలిపివేయగా పల్లెతాండ, కొర్రతాండ, సంద్రాల్లగడ్డతాండలు ఇప్పటికే ఏకగ్రీవం మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో తాండూరు సెగ్మెంట్లో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ

ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిసిన ఎమ్మెల్యే బుయ్యని

- ఎమ్మెల్యే కృషితో అధిక స్థానాలు ఏకగ్రీవం
- ఎమ్మెల్యేలను అభినందించిన మీనాక్షి నటరాజన్

2లో



# ముగిసిన మూడో విడత పోలింగ్

**మొదటిపేజీ తరువాయి...**

బరిలో ఉన్నారు. అలాగే 1,590 వార్డు స్థానాలకు 142 స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 1,448 వార్డుస్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. 3,943 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన ఎన్నికలు కోర్టు కేసు ఉన్నందనా ఎన్నికలు నిర్వహించడం లేదు. ఎన్నికల విధుల్లో 1969 మంది పీవోలు, 2809 వోపీవోలు, సున్నితమైన పోలింగ్ స్టేషన్లలో 24 మంది మైక్రో అబ్జర్వర్లు, 55 మంది జోనల్ అధికారులు, ఎఫ్ఎస్టీలు 21, ఎస్ఎస్టీలు 21, స్టేజ్-2 ఆర్వోలు 193, మండల స్థాయి పర్యవేక్షకులు 21, ఎంసీసీ బృందం22, వ్యయ బృందాలు (ఏఈవోలు) 21 విధుల్లో పాల్గొన్నారు. 30 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహించారు. సమస్యాత్మక కేంద్రాలతో నాటె కౌంటింగ్ కేంద్రాల్లో పోలింగ్‌ను వీడియో గ్రఫీ నిర్వహించారు.



**ఫేజ్-3లో.. మండలాల వారీగా పోలైన ఓటర్ల వివరాలు**

| మండలం | పురుషులు | మహిళలు | ఇతరులు | పోలైనవి | శాతం |
|---|---|---|---|---|---|
| అబ్దుల్లాపూర్‌మెట్ | 17575 | 17688 | 4 | 27864 | 79.01 |
| ఇబ్రహీంపట్నం | 15780 | 16053 | 2 | 28502 | 89.53 |
| కందుకూరు | 25440 | 25434 | 0 | 44686 | 87.84 |
| మాడ్గుల | 21492 | 20708 | 0 | 36717 | 87.01 |
| మహేశ్వరం | 21994 | 22098 | 4 | 36416 | 82.58 |
| మంచాల | 20203 | 19182 | 0 | 35739 | 90.74 |
| యాచారం | 24973 | 25221 | 1 | 43447 | 86.56 |
| మొత్తం | 147457 | 146384 | 11 | 253371 | 86.22 |

**86.22 శాతం పోలింగ్ నమోదు..**

జిల్లాలోని 7 మండలాల్లో బుధవారం నిర్వహించిన మూడో దశ పంచాయతీ ఎన్నికల్లో అత్యధికంగా మంచాల మండలంలో 90.74 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటల వరకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. చలిని సైతం లెక్క చేయకుండా క్యూలైన్లో నిలబడి ఓటు వేశారు. ఉదయం 9 గంటల వరకు 21.58 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 11 గంటల వరకు 53.54 శాతం పోలింగ్ నమోదు కాగా ఒంటి గంట రకు 81.54 శాతం నమోదైంది. పోలింగ్ ముగిసే వరకు 86.22 శాతం పోలింగ్ నమోదైంది.

**ఓటేసిన వందేళ్ల అవ్వ...**

మహేశ్వరం మండలంలో 100 సంవత్సరాలు వయస్సున ఓ వృద్ధురాలు ఎలాంటి సహాయం లేకుండా స్వయంగా పోలింగ్ కేంద్రానికి చేరుకుంది. తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధాప్యాన్ని లెక్కచేయకుండా ఓటు వేసిన అమె పట్టుదల అందరికీ ఆదర్శంగా నిలిచింది.

**ఓటేసిన ప్రముఖులు**

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి తన కుటుంబ సభ్యులతో కందురూరులో ఓటు వేశారు. లండన్‌లో ఎంఎస్ చదువుతున్న విద్యార్థి లవణ్ కుమార్ అక్కడి నుంచి వచ్చి ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కున్నారు. జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్ ఆయన ఓటు వేశారు.

**పోలింగ్ సరళీని పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి**

జిల్లాలో మూడో విడతలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పరిశీలించారు. బుధవారం మహేశ్వరం మండలం తుమ్మలూరు, మహేశ్వరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ నిర్వహన, ఏర్పాట్లను పరిశీలించిన సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోటీచేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్‌లో నమోదు చేయాలని సంబంధిత స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా నిర్వహించాలన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణంలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికి ఓటు హక్కు కల్పించాలని చెప్పారు. ఒంటి గంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లో ఎవరిని అనుమతించరాదని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, కౌంటింగ్ ప్రక్రియలో చిన్న తప్పిదాలకు తావివ్వకుండా ప్రశాతంగా కౌంటింగ్ చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# శీతాకాల విడిది కోసం.. హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**మొదటిపేజీ తరువాయి...**

కె.రామకృష్ణ రావు, రాష్ట్ర డీజీపీ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి ప్రత్యేక వాహనంలో రాష్ట్రపతి నిలయానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ముందుగానే హకీంపేట విమానాశ్రయానికి చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణ రావులకు జిల్లా కలెక్టర్ మను చౌదరి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముఖ్యంగా హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్కానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్లు, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు ఎగురవేతపై నిషేధం విధించారు. పర్యటన వివరాల ప్రకారం, 18న రాష్ట్రపతి నిలయంలో విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలింసిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖుల కోసం నిర్వహించే 'ఎట్ హోమ్' కార్యక్రమం, పౌరుల భేటీలో పాల్గొంటారు. అనంతరం 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో తాండూరు సెగ్మెంట్లో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ

**తాండూరు,మేజర్ న్యూస్ (డిసెంబర్ 17):** తాండూరు నియోజకవర్గంలో ఇటీవల జరిగిన లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధికంగా గెలుపించుకొని సత్తచాటింది. ముఖ్యంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఇరవై ఐదుకు పైగా పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే సర్పంచ్ లుగా నిలిచారు. లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయడంకా మోగించడంతో బుధవారం నాడు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌ను కలిశారు. తాండూరు నియోజకవర్గంలో తొలి విడుతలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన అభ్యర్థులు, ఏకగ్రీవమైన పంచాయతీల గురించి వివరించారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని అభినందించారు.

# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత ఎన్నికలు

- **పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**
- **75% పోలింగ్ నమోదు**

**పూడూర్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 17):** పూడూరు మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎన్నికల అధికారి షేక్ యాస్మిన్ భాషతో కలిసి మండల పరిధిలోని మన్నెగూడ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు.

**పూడూర్ మండలం నూతన సర్పంచులు వీరే..**

1. బాకాపూర్ గ్రామ సర్పంచ్ బసవ మంజుల శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ విజయం.
2. దేవనోని గూడా గ్రామ సర్పంచ్ నిర్మల నారాయణ,కాంగ్రెస్ పార్టీ విజయం.
3. పుడుగుర్తి గ్రామ సర్పంచ్ మల్లమ్మ మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ విజయం.
4. రాకంచెర్ల గ్రామ సర్పంచ్ కమిలిబాయ్ పెంటయ్య, కాంగ్రెస్ పార్టీ విజయం.
5. తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ లలిత ఆంజనేయులు,బీజేపీ పార్టీ విజయం.
6. మెడికొండ గ్రామ సర్పంచ్ మేకల అనిత గోపాల్,కాంగ్రెస్ పార్టీ విజయం.
7. చింతల పల్లి గ్రామ సర్పంచ్ యశోద నర్సింలు,కాంగ్రెస్ పార్టీ విజయం.



8. మిట్ట కంకల్ గ్రామ సర్పంచ్ రావుల గోపాల్,కాంగ్రెస్ పార్టీ విజయం.
9. సిరిగాయ పల్లి గ్రామ సర్పంచ్ అంబటి రాజు, కాంగ్రెస్ పార్టీ విజయం.
10. కుత్బుల్లాపూర్ గ్రామ సర్పంచ్ సరిత శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ విజయం.
11. కెరెవెల్లి గ్రామ సర్పంచ్ కాటం రామచంద్రయ్యా, కాంగ్రెస్ పార్టీ విజయం.
12. గట్టుపల్లి గ్రామ సర్పంచ్ పద్మ రాజు,బిఆర్ఎస్ పార్టీ విజయం.
13. తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ అనూష మేఘూరాజు, స్వతంత్ర అభ్యర్థి గెలుపు.
14. మంచన్పల్లి గ్రామ సర్పంచ్ రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ విజయం.
15. రేగడి మామిడిపల్లి గ్రామ సర్పంచ్ భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ విజయం.
16. మన్నెగూడ గ్రామ సర్పంచ్ దరక్షన్ తమన్న అజీమ్ పటేల్ కాంగ్రెస్ పార్టీ విజయం.
17. ఎన్కేపల్లీ గ్రామ సర్పంచ్ తుంపల్లి దయాకర్, బిఆర్ఎస్ పార్టీ విజయం.
18. తుర్క ఎన్కేపల్లి గ్రామ సర్పంచ్ పరిశమోని మంజుల వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ విజయం.
19. చీలాపూర్ గ్రామ సర్పంచ్ మరియమ్మ,కాంగ్రెస్ పార్టీ విజయం.
20. కడుమూర్ గ్రామ సర్పంచ్ శివ శంకర్,బిఆర్ఎస్ పార్టీ విజయం.
21. గోంగుపల్లి గ్రామ సర్పంచ్ ఎం.సత్యం, కాంగ్రెస్ పార్టీ విజయం.
22. నిజాంపేట్ మేడిపల్లి గ్రామ సర్పంచ్ జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ విజయం.
23. మేడిపల్లి కలాన్ గ్రామ సర్పంచ్ తెలుగు పల్లవి రాజు, కాంగ్రెస్ పార్టీ విజయం.
24. అంగడి చిట్టంపల్లి గ్రామ సర్పంచ్ యాదవ రెడ్డి,బి.ఆర్.ఎస్ పార్టీ విజయం.
25. సోమను గుర్తి గ్రామ సర్పంచ్‌గా ఎన్కేపల్లి నర్సింలు,బీఆర్ఎస్ పార్టీ విజయం.
27. మీర్జాపూర్ గ్రామ సర్పంచ్‌గా కొన్నింటి సుజాత మల్లేష్,స్వతంత్ర అభ్యర్థి.
28. కొత్తపల్లి గ్రామ సర్పంచ్ దీపిక పాపిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఏకగీగ్రవం, పార్టీ తరపున గెలుపొందారు.

# మాడ్గుల మండలంలో ప్రశాంతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి...**

అయ్యాయి. ఇకపోతే మండల వ్యాప్తంగా 30 గ్రామపంచాయతిలకు నిర్వహించిన ఎన్నికల్లో 270 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు 87 శాతం పోలింగ్ నమోదుకాగా 36717 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా మధ్యాహ్నం 2గంటల తర్వాత ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓట్ల లెక్కింపు ప్రారంభమై వార్డుల ఫలితాల అనంతరం ఉత్కంఠగా సాగిన ఓట్ల లెక్కింపులో మాడ్గులలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థినీ ముదెంటి రజితదేవయ్యగౌడ్ 970 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

**సర్పంచ్‌లుగా గెలుపొందిన కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు**

1) కొల్కులపల్లిలో భట్టు అనురాధకిషన్‌రెడ్డి (2)నర్సాయపల్లిలో కొత్త జ్యోతిపాండుగౌడ్, (3) ఆర్కపల్లిలో కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి (4) ఇర్విన్‌లో బావండ్లపల్లి కోటయ్య (5) అప్పారెడ్డిపల్లిలో కాస సత్యనారాయణ (6)కొత్త బ్రాహ్మణపల్లిలో దుగ్గింపూడి మల్రెడ్డి, (7) మాడ్గులలో ముదెంటి రజితదేవయ్యగౌడ్ (8) పల్గుతాండలో బానావత్ పద్మమహేందర్‌నాయక్ (9) కాత్రగానితాండలో కాత్రావత్ శాంతినందృనాయక్, (10) గుడితాండలో మధునాయక్,(11) కాశగూడెంలో షేక్ చాన్‌పాష (12) అంతంపేటలో ఏటెల్లి వెంకటయ్య, (13) రాందుగ్యాలలో వడ్త్యావత్ తిరుపతినాయక్, (14) గిరికొత్తపల్లిలో ఇట్టె భాగ్యమ్మ, (15) కూభ్యతాండలో నేనావత్ దేవి, (16) అన్నెబోయిన్‌పల్లిలో ఆమనగంటి భాస్కర్‌రెడ్డి (17) పకీరతాండలో శారదశ్రీనుబావోజీ, (18) చంద్రాయన్‌పల్లిలో ఆమనగంటి రాధరమేష్‌రెడ్డి (19) సుద్ధపల్లిలో గజ్జె స్వాతిసత్యంగౌడ్, (20) అందుగులలో పోతులపల్లి శ్రీనివాసులు, (21) జయరాంతాండలో వడ్త్యావత్ బాలునాయక్ (22) కలకొండలో నకిరెకంటి లక్ష్మమ్మబుచ్చయ్య (23)జర్పులతాండలో జర్పుల కమ్లిలక్యనాయక్ సర్పంచ్‌లుగా గెలుపొందారు.

**బిఆర్ఎస్ బలపర్చిన వారిలో సర్పంచ్‌లుగా గెలుపొందినవారు**

(1)నల్లజెర్వులో కట్ట జయమ్మ యాదయ్య (2) దొడ్లపహాడ్‌లో ముచ్చర్ల ఈదంగౌడ్ (3) అవురుపల్లిలో కిన్నెర పోచయ్య (4) బ్రాహ్మణపల్లిలో కోరుకోరు తిరుతపయ్య (5) నాగిల్లలో పాలకూర్ల సంతోషరాజుగౌడ్, (6)ఫిరోజ్‌నగర్‌లో కలకొండ జంగమ్మశ్రీను సర్పంచ్‌లుగా గెలుపొందారు. అదేవిధంగా (1)నల్లవారిపల్లిలో స్వతంత్ర అభ్యర్థిగా ఎలగొండ్ల జగన్ సర్పంచ్‌గా గెలుపొందారు. కాగా స్థానికంగా అందిన సమాచారం మేరకు గెలుపొందిన సర్పంచ్‌ల వివరాలు ఇలా వండగా పూర్తి వివరాలు అధికారికంగా వెలువరించాల్సి వుంది.

# తుది విడత పోలింగ్ ప్రశాంతం...

● ఐదు మండలాల్లో 83.56 శాతం పోలింగ్ ● పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల పరిశీలకురాలు షేక్ యాస్మిన్ భాష,అడిషనల్ కలెక్టర్



పరిగి మండలం రూప్ ఖాన్ పేట్ గ్రామంలో ఓట్లు వేయడానికి లైన్లో నిలబడ్డ మహిళ ఓటర్లు.

**పరిగి, మేజర్ న్యూస్ (డిసెంబర్17)**: గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జరిగిన చివరి విడత ఎన్నికలు పరిగి నియోజక వర్గంలో ని పరిగి, దోమ, కులక చర్ల, పూడూరు, చౌడాపూర్ ఐదు మండలాల పరిధిలో జరిగిన చివరి విడత పంచాయతీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ఒంటి గంట వరకు కొనసాగింది. ఓటు వేయడానికి పల్లెజ నం ఆసక్తి చూపారు. గ్రామాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ ఉద యం నుంచే ఓటర్లు కేంద్రాల వద్ద బారులు దీరారు. 18 ఏళ్ల నుంచి 90 ఏళ్ల వృద్ధురాళ్లు కూ డా ఎంతో ఉత్సాహంతో ఓటు హక్కు ను వినియో గించుకున్నారు. వృద్ధులను పోలింగ్ కేంద్రాల వద్దకు వీల్ చైర్లలో తీసుకొచ్చి ఓటు వేయిం చారు. పరిగి నియోజక వర్గం ఐదు మం డలాలు కలి పి 83.76 శాతం పోలింగ్ జరిగింది. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమ్మోహన్ రెడ్డి తన స్వగ్రామం దోమ మండలం శివారెడ్డి పల్లి గ్రామంలో కుటుంబ సమే తంగా తమ ఓటు హక్కును వినియో గించుకున్నా రు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశా రు. పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల పరిశీలకురాలు షేక్ యాస్మిన్ భాష, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్డిఓ వాసు చంద్ర, పరిగి డిఎస్పి శ్రీనివాస్ పర్యవేక్షించారు.



ఓటు వేయడానికి వీల్ చైర్ సహాయంతో తీసుకొస్తున్న సిబ్బంది.

**❍ పరిగి నియోజక వర్గ పోలింగ్ వివరాలు:**
పరిగి నియోజక వర్గ వ్యాప్తంగా మొత్తం 157 గ్రామ పంచాయతీలకు గాను 18 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. 139 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. 139 గ్రామ పంచాయతీ లకు గాను 167114 మంది ఓటర్లు ఉండగా వారిలో బుధవారం జరిగిన చివరి విడత ఎన్నికల్లో 139646 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. పరిగి నియోజక వర్గ వ్యాప్తంగా 83.56 శాతం పోలింగ్ నమోదైంది.

**❍ పరిగి నియోజక వర్గంలోని మండలాల వారిగా పోలింగ్ వివరాలు:**

**❍ పరిగి మండలం:**
పరిగి మండలంలో మొత్తం 32 ఉండగా అందులో రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 30 గ్రామపంచాయతీలకు గాను 30034 మంది ఓటర్లు ఉండగా 26522 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పరిగి మండలం లో 88.31శాతం పోలింగ్ నమోదైంది.

**❍ దోమ మండలం:**
దోమ మండలంలో మొత్తం 36 గ్రామ పంచాయతీలకు గాను 5 పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 31 పంచాయతీలకు గాను 39250 ఓటర్లు ఉండగా 32458 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దోమ మండలం లో 82.70 శాతం పోలింగ్ నమోదైంది.

**❍ పూడూరు మండలం:**
పూడూరు మండలంలో మొత్తం 32 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అయింది. మిగతా 31 గ్రామ పంచాయతీలకు గాను 42823 ఓటర్లు ఉండగా 35636 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పూడూరు మండలం వ్యాప్తంగా 83.22 శాతం పోలింగ్ నమోదైంది.

**❍ కులకచర్ల మండలం:**
కులక చర్ల మండలంలో మొత్తం 33 గ్రామ పంచాయతీలకు గాను 4 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 29 గ్రామ పంచాయతీ లకు గాను 35247 ఓటర్లకు గాను 28980 మంది ఓటర్లు తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. కులక చర్ల మండల వ్యాప్తంగా 82.22 శాతం పోలింగ్ నమోదైంది.



మహిళ సహాయంతో ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వస్తున్న వృద్ధురాలు.

**❍ చౌడాపూర్ మండలం:**
చౌడాపూర్ మండలలో మొత్తం 24 గ్రామ పంచాయతీలకు గాను 6 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 18 గ్రామ పంచాయతీ లకు గాను 19760 ఓటర్లు ఉండగా 16050 ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. చౌడాపూర్ మండల వ్యాప్తంగా 81.22 శాతం పోలింగ్ నమోదైంది.



గడిసింగాపూర్‌లో ఎన్నికలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్.



రంగాపూర్ గ్రామంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల పరిశీలకురాలు షేక్ యాస్మిన్ భాష.

# యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు అదృశ్యం..

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17):
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం, యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు కొండబోయిన నరసింహ (75) అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళనకు దారి తీసింది.యాద్గార్‌పల్లి గ్రామంలో నివసిస్తున్న కొండబోయిన బాలయ్య (తండ్రి: లేట్ వెంకయ్య)కు అన్నయ్య అయిన నరసింహ గత కొన్ని సంవత్సరాలుగా కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తూ ఉన్నారు.

అయితే ఆయనకు కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ నేపథ్యంలో తేదీ 12-12-2025 న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిన నరసింహ తిరిగి ఇంటికి రాలేదు.

అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు.ఈ విషయమై కొండబోయిన బాలయ్య కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. వృద్ధుడి ఆచూకీ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కీసర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి అంజనేయులు బుధవారం వెల్లడించారు.నరసింహకు సంబంధించిన సమాచారం ఎవరైనా తెలుసుకుంటే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా కీసర పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు.

### పరిగి మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో

# బిఆర్ఎస్ హవా...

● 17 స్థానాల్లో బిఆర్ఎస్ విజయ కేతనం...
● 10 స్థానాల్లో కాంగ్రెస్ విజయం ● ఒక స్థానంలో బీజేపీ, రెండు స్థానాల్లో స్వాతంత్ర్య అభ్యర్థుల విజయం.....

పరిగి.మేజర్ న్యూస్ (డిసెంబర్ 17).
తుది విడతలో జరిగిన ఎన్నికల్లో పరిగి మండలంలో బిఆర్ ఎస్ పార్టీ 17 స్థానాలు సాధించిగా 9 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కేవలం కైవసం చేసుకోగా ఒక స్థానంలో బీజేపీ, రెండు స్థానాల్లో స్వాతంత్ర్య అభ్యర్థులు గెలుపొందారు. పరిగి మండల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచుల వివరాలు:

**బిఆర్ఎస్ గెలుపొందిన గ్రామ పంచాయతీ వివరాలు :**
01. రంగాపూర్ - కరణం మందాకిని - బిఆర్ఎస్.
2. తొండపల్లి - గుర్రంపల్లి కృష్ణ - బిఆర్ఎస్.
3. ఖుదావంద్ పూర్ - మోడే యాదయ్య- బిఆర్ఎస్.
4. పేట మాదారం - జానమ్మ గారి ఎదు భూషణ్ రెడ్డి - బిఆర్ఎస్.
5. రాపోల్ - ఎర్రవండ్ల హేమలత - బిఆర్ఎస్.
6. ఇబ్రహీంపూర్ - బూరుగు ఆశప్ప - బిఆర్ఎస్.
7. లక్ష్మీదేవి పల్లి - గౌరారం హనుమయ్య - బిఆర్ఎస్.
8. నారాయణపూర్ - ఎం. సత్యనారాయణ రెడ్డి - బిఆర్ఎస్.
9. బర్కత్ పల్లి - పోలేపల్లి భ్రమరాంబ - బిఆర్ఎస్.
10. రాఘవపూర్ - ఏర్పుల స్రవంతి - బిఆర్ఎస్.
11. రూప్ ఖాన్ పెట్ - గాలి గూడెం అంజిలమ్మ - బిఆర్ఎస్.
12. రావులపల్లి - గంధం మంజుల - బిఆర్ఎస్.
13. చిట్యాల్ - చింతగల రాజు - బిఆర్ఎస్.
14. బసిరెడ్డి పల్లి -మొగిలి గిద్ద మంజుల - బిఆర్ఎస్.
15. మిట్ట కోడూర్ - పి.మాణిక్యం - బిఆర్ఎస్.
16. సయ్యద్ పల్లి - పల్లె మోని మంజుల - బిఆర్ఎస్.
17. మాదారం - బోయిని రాములు - బిఆర్ఎస్.

**కాంగ్రెస్ గెలుపొందిన గ్రామ పంచాయతీ వివరాలు:**
1. గడిసింగాపూర్ - గోధుమ గడ్డ అలవేలు - కాంగ్రెస్.
2. చిగురాల్ పల్లి - మహమ్మద్ ఆయేషా బేగం - కాంగ్రెస్.
3. గోవిందా పూర్ - మూడవత్ హరిచందర్ - కాంగ్రెస్.
4. జాఫర్ పల్లి - చాకలి మహేష్ కుమార్ - కాంగ్రెస్.
5. కాడ్లాపూర్ - సోమగారి పుల్లయ్య - కాంగ్రెస్.
6. లక్నాపూర్ - చల్ల వెంకటమ్మ - కాంగ్రెస్.
7. నరసయ్యగూడ - అంజమోని బాలరాజ్ - కాంగ్రెస్.
8. సాలిప్పల బాట తాండ - కేతావత్ లక్ష్మీబాయి - కాంగ్రెస్.
9. సోండేపూర్ - నేనావత్ శంకర్ - కాంగ్రెస్.
10. హీర్య నాయక్ తండా - కమల బాయి - కాంగ్రెస్.

**బీజేపీ అభ్యర్థి:**
01. రంగంపల్లి - కిష్టముని అశోక్ - బీజేపీ.

**స్వతంత్ర్య అభ్యర్థులు:**
01. యాబాజీ గూడ... కంకరి యాదమ్మ... స్వతంత్ర్య అభ్యర్థి.
02. పోల్కంపల్లి - ఉప్పరి సోనీ - స్వాతంత్ర్య అభ్యర్థి.

# అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలెక్కడ?

● జనప్రియ వెంచర్‌పై కేసులు నమోదు చేయక పోవడంపై గ్రామస్తుల ఆగ్రహం




**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 17):** ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన జనప్రియ వెంచర్‌పై ఇప్పటివరకు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని గ్రామ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. శ్రీరంగవరం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 218 ప్రభుత్వ భూమి అని అధికారులు నిర్ధారించి బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ, అనంతరం సంబంధిత అధికారులు చేతులు దులుపుకున్నట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమి చుట్టూ ప్రహరీ నిర్మాణం జరుగుతున్నా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో, వెంచర్ యాజమాన్యం తనకు నచ్చిన విధంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టి తరలించిన వెంచర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్న అధికారులు, ఆ హెచ్చరికలను కేవలం మాటలకే పరిమితం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటివరకు అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడిన వెంచర్‌పై గానీ, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్రహరీ నిర్మాణాలు చేపట్టిన వారిపై గానీ కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇదంతా కళ్లారా చూసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లే అక్రమాలు కొనసాగుతున్నాయ ని, ఇప్పటికైనా ప్రభుత్వ భూములను పరిరక్షించి ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్టీసీ బస్సు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 17)ః ఓ వ్యక్తి కాలుపై నుంచి ఆర్టీసీ బస్సు ఎక్కి తీవ్ర గాయలైన సంఘటన బుధవారం చేవెళ్ల ఆర్టీసీ బస్ స్టాండ్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...చేవెళ్ల మండల రేగడి ఘనాపూర్ గ్రామానికి చెందిన పుర్ర యాదయ్య గ్రామ పారిశుద్ధ్య కార్మికునిగా పని చేస్తున్నాడు. పని నిమిత్త చేవెళ్లకు వచ్చి తిరుగు ప్రయాణంలో చేవెళ్ల బస్ స్టాండ్‌లో వికారాబాద్ బస్సు ఎక్కుతుండగా కాలు జారీ కిందపడ్డాడు. బస్సు వెనుక టైర్లు అతని కాలుపై నుంచి వెళ్లగా ఎడమ కాలు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. స్థానికులు 108 సహాయం చేవెళ్ల ప్రభుత్వ ఆసుప్రతికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నగరానికి తరలించారు.



# ప్రశాంతంగా ముగిసిన మూడవ విడత పంచాయతీ ఎన్నికలు

**మండలంలో 85 శాతం పోలింగ్**

**బీజేపీ బలపరిచిన అభ్యర్థులు 12,కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9**



చంటిపాపతో ఓటు వేయడానికి వచ్చిన మహిళ



కొత్తగూడ సర్పంచ్‌గా బొక్క సువర్ణ అంజిరెడ్డి



బైరాగిగూడ సర్పంచ్‌గా పల్స కృష్ణగౌడ్



మీర్‌ఖాన్‌పేట్ సర్పంచ్‌గా ఆలూరి నరేష్

కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 17):మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిసాయి. కందుకూరు మండలంలోని పంచాయతీ ఎన్నికలకు అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం నుండే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉదయం నుండి మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం ముగింపు వరకు పుంజుకుంది. మండలంలోని 51706 ఓట్లకు గాను 44686 ఓట్లు 87.84 శాతం నమోదు అయ్యాయి. మండలంలోని 35 గ్రామ పంచాయతీలకుగాను బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 12,కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9 మంది గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థులు ఈ నెల22 వ తేదిన ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# దోమల నివారణకు డ్రోన్‌తో స్ప్రే



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః మణికొండ మున్సిపల్‌లోని దోమల నివారించాలని నిరసన చేసిన సందర్భంగా మున్సిపల్ అధికారులు బుధవారం నెక్నాంపూర్ పెద్ద చెరువు పరిసర ప్రాంతాలలో డ్రోన్ ద్వారా దొమలు వృద్ధి చెందకుండా మందును చల్లడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సంగం శ్రీకాంత్, స్పోర్ట్స్ విభాగపు అధ్యక్షులు భాను చందర్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కాందాడ ప్రవీణ్, ఎర్రోళ్ల నరేష్, బండి శ్యాం సుందర్ తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.

# రామ్‌మోహన్‌కు శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షులు రామ్ మోహన్ గుంటూర్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ షాట్‌పుట్ చాంపియన్ షిప్ 2025 పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించి నందుకు బాల్ బ్యాడ్మింటన్ ముఖ్య సలహదారు అందె లక్ష్మణ్ రావు శుబాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజస్థాన్ జైపూర్‌లో జరుగ బోయో 2026 నేషనల్స్‌కి ఎంపిక కావడం సంతోషకరమని, నేషనల్స్‌లో కూడా విజయం సాధించాలని కొరారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతను అలవర్చుకోవాలి

**సంఘ సేవకుడు పాపిశెట్టి రాము**



ఆమనగల్లు మేజర్ న్యూస్ డిసెంబర్ 17 : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతను అలవర్చుకొని ముందుకు సాగాలని సంఘ సేవకుడు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము అన్నారు. పట్టణ సమీపంలోని అయ్యప్ప కొండ ఆలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో నే మానసిక ప్రశాంతత సాధ్యమని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారుఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 17 జాతీయ కబడ్డీ పోటీలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థి ఎంపిక



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17) : ఆమనగల్లు మండలంలోని శంకర్ కొండ గ్రామ పంచాయతీలోని దయ్యాల బోడు తండా కు చెందిన ఎన్ సాయి చరణ్ జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించే అండర్ 17 విభాగం జాతీయ కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణం లోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న సాయి చరణ్ తెలంగాణ రాష్ట్ర ఇంటర్ స్కూల్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించినట్లు వారు వివరించారు.

# మామిడిపల్లిని ప్రత్యేక డివిజన్‌గా చేయాలి

**జిహెచ్ఎంసి బడంగ్ పేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన విజయేందర్ రెడ్డి**




జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17):మామిడిపల్లిని ప్రత్యేక డివిజన్ గా చేసి, చార్మినార్ జోన్ లో కాకుండా ఎల్బీనగర్ జోన్ లో కలపాలని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు లిక్కి విజయేందర్ రెడ్డి అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం జిహెచ్ఎంసి బడంగ్ పేట్ సర్కిల్ కార్యాలయంలోని అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ. అభివృద్ధి పదంలో ముందున్న మామిడిపల్లి ప్రాంతాన్ని జల్ పల్లి డివిజన్ కాకుండా మామిడిపల్లి డివిజన్ గా మార్చాలని అన్నారు. మామిడిపల్లిని డివిజన్ గా చేయడంతో పాటు చార్మినార్ జోన్ నుండి తొలగించి ఎల్బీనగర్ జోన్ లో కలపాలని, అప్పుడే ఈ ప్రాంతంలోని ప్రజలకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు విఘ్నేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ షాకోట్‌లో మల్లేష్ యాదవ్ 18వ ఘనంగా పడి పూజ



గండిపేట్, మేజర్ న్యూస్( డిసెంబర్ 17) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని హైదర్ షాకోట్ డివిజన్ లో మల్లేష్ యాదవ్ తన 18వ పడి పూజ ను ఘనంగా నిర్వహించారు. కట్ల వీర వెంకటేశ్వరరావు గురుస్వామి, అంతారం సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ కన్నుల పండుగగా జరిగిందని మల్లేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ... తన 18వ పడిపూజ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నదానం చేశారని వెల్లడించారు. పడి పూజలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొనడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూలపల్లి కృష్ణారెడ్డి, కే. శ్రీనివాస్ యాదవ్, సురేష్ చారి, గోనె నవీన్, గోపాల్ గురుస్వామి, దాసరి రమేష్ గురుస్వామి, శివ స్వామి, కుమ్మరి లక్ష్మణ్, వేణు, కుమార్ యాదవ్, పాశం కుమార్ యాదవ్, సంతోష్, రోహిత్ రాజ్, నరేంద్ర స్వామి, శ్రీకాంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆరు డివిజన్లుగా విభజించాలి

**బహుజన సమాజ్ పార్టీ తుర్కయంజాల్ సర్కిల్ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ**




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 17 ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీని కేవలం రెండు డివిజన్లుగా విభజించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తుర్కయంజాల్ సర్కిల్ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ అన్నారు.వార్డుల విభజనను ఖండిస్తూ బుధవారం తుర్కయంజాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పట్నం రమేష్ మాట్లాడుతూ 24 వార్డులు ఉన్నటువంటి తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఐదేళ్ల క్రితం ఉన్న జనాభా కంటే ప్రస్తుతం రెట్టింపు అయ్యిందని, భవిష్యత్తులో మరింత జనాభా పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రక్కనే ఉన్న ఆదిభట్ల మున్సిపాలిటీని 15000 జనాభాకు ఒక డివిజన్ చొప్పున ఏర్పాటు చేశారని, అదే ప్రాతిపదికన తుర్కయాంజాల్ మున్సిపాలిటీ లో ఆరు డివిజన్లు ఏర్పాటు కావడానికి అవకాశం ఉందని తక్షణమే ఉన్నత్తాధికారులు స్పందించి పాలనా సౌలభ్యం కొరకు ఆరు డివిజన్లుగా విభజించి తుర్కయంజాల్ ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లపంగి రాజు, కోశాధికారి చెక్క రంజిత్ కుమార్ , సోషల్ మీడియా కన్వీనర్ ఏర్పుల రవి కుమార్ , కోహెడ సెక్టార్ అధ్యక్షులు శీలం అంగద్ కుమార్ ,మాజీ కార్యదర్శి జంతుక సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి బాటలు వేయండి...

● అన్ని విధాల సహకారం అందిస్తా.. ● ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః అభివృద్ధికి బాటలు వేయండి అన్ని విధాల సహకరిస్తానని ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండలానికి వచ్చిన సందర్భంగా పెద్దేముల్ గ్రామ నూతనంగా ఎంపికైన సర్పంచ్ దాసరి నర్సిములు స్వాగతం పలికారు. నర్సిములు కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి ఘనంగా శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన సర్పంచ్‌లు అభివృద్ధికి బాటలు వేస్తే అన్ని విధాల సహకరిస్తా అన్నారు. గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్ల వేళల ఉంటుందన్నారు. రాజకీయాలకు అతీతంగా



పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పేదలకు అందించే ప్రతి పథకం అందేల చుడాలన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పెద్దేముల్ సర్పంచ్ నర్సిములు కోరారు. ప్రజలతో మమేకం అవ్వాలని, ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని పెర్కోన్నారు. అవసరం అయిన నిధులు తాము అందించేందుకు ఎల్ల వేళలా సిద్దంగా ఉంటానని మహేందర్‌రెడ్డి హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, మదుసుధన్‌రెడ్డి ,కుమ్మరి విఠల్, బోయిని నర్సిములు, నాగభూషణం, దాసరి సాయులు, రంగయ్యతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# పెద్దేముల్‌లో ఘనంగా అయ్యప్ప పడి పూజ

● మారుమోగిన అయ్యప్ప స్వాముల భజన కీర్తనలు
● తరలివచ్చిన భక్తులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః పెద్దేముల్ మండల కేంద్రంలో బుదవారం అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా సాగింది. పెద్దేముల్ గ్రామానికి చెందిన తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ ఎస్. జితేందర్‌రెడ్డి - పద్మ(దోర) నివాసంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో మాల దారణ వేసుకున్న అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గోన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా జరిగింది. ఎస్. జితేందర్‌రెడ్డి కుమారుడు ఎస్. అభినవ్‌రెడ్డి (కన్యస్వామి) మాలదారణ వేసుకున్న సందర్భంగా అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామిని కీర్తిస్థు స్వాములు భజన కీర్తనలతో శరణు గోషను మార్మోగించారు. జితేందర్‌రెడ్డి - పద్మ కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు.



పెద్దేముల్‌లో పూజలు అందుకుంటున్న అయ్యప్ప సామి

తాండూరు, కోటపల్లి, వికారాబాద్, హైద్రాబాద్‌తో పాటు పలు గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు పాల్గోన్నారు. పడి పూజ ప్రారంభం నుండి సుమారు రెండు గంటల పాటు ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డితో పాటు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌నారాయణరెడ్డి, నాయకులు మదుసుధన్‌రెడ్డి, వెంకటరెడ్డి, రుద్రారం మహిపాల్‌రెడ్డి, నరేందర్, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ ద్యావరి నరేందర్‌రెడ్డి, పెద్దేముల్ సర్పంచ్ దాసరి నర్సిములు, తట్టెపల్లి సర్పంచ్ నారాయణ గౌడ్, మన్‌సాన్‌పల్లి మాజీ సర్పంచ్ మాణ్యానాయక్, ఎల్లారెడ్డి, ప్రవీన్‌కుమార్, రాము నాయక్‌తో పాటు పలు గ్రామాల నాయకులు, మాజీ అయ్యప్ప సాములు తదితరులు పాల్గోన్నారు. మహేంద ర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన భక్తి భావం అలవర్చుకోవాలన్నారు. అయ్యప్ప స్వామి కృపతో అందరు సంతోషంగా ఉండాలన్నారు.



అయ్యప్పకు అభిషేకం చేస్తున్న అయ్యప్ప సాములు



అయ్యప్ప పడి పూజల్లో పాల్గోన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



పడి పూజల్లో కన్యస్వామి కుటుంబ సభ్యులు



పడి పూజల్లో పాల్గోన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

తాండూరు టౌన్‌లో రోడ్లపై ఉన్న ఆక్రమణలను

## స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

● నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
● కమిషనర్ యాదగిరి వెల్లడి



అక్రమనలను పరిశీలిస్తున్న దృశ్యం.

తాండూరు,మేజర్ న్యూస్(డిసెంబర్ 17):తాండూరు టౌన్‌లోని ప్రధాన రోడ్లు, తదితర ప్రాంతాలలలో అక్రమంగా వెలసిన ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలి అని మున్సిపల్ కమిషనర్ యాదగిరి పేర్కొన్నారు. మూడు రోజుల్లో ఈ అక్రమాలను తొలగించుకోవాలి అని అన్నారు. తాండూరులోని పాత మున్సిపల్ కార్యాలయం ముందు నుండి మార్కెట్ వరకు ఉన్న రోడ్డు ఇరువైపులా ప్రాంతాన్ని బుధవారం నాడు మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. రోడ్ల పై అడ్డదిద్ధంగా వివిధ రకాల వ్యాపారాలు చేయడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది అని అన్నారు ఎక్కడబడితే అక్కడ రోడ్లను ఆక్రమించడం సబబు కాదు అని అన్నారు. రోడ్ల విస్తరణను దృష్టిలో పెట్టుకొని అక్రమనల తొలగింపునకు సహకరించాలి అని పేర్కొన్నారు. ఇచ్చిన గడువులోగ అక్రమనలను తొలగించకపోతే మున్సిపల్ ద్వారా తొలగిస్తాం అని కమిషనర్ యాదగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు వంశీదర్,నరేష్, ప్రియా,వెంకటయ్య, ఉమేష్,ప్రవీణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్మకన్నె సర్పంచ్ బ్యాగరి నరేష్...

● ఎమ్మెల్యే బిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక
● ఎల్మకన్నెలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి సర్పంచ్‌గా ఎన్నికైన బ్యాగరి నరేష్ ● గ్రామ అభివృద్ధికి నా సహకారం ఎప్పటికీ ఉంటుంది ● మీరందరూ కలిసికట్టుగా ఉండండి
● ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సూచన



కాంగ్రెసలో చేరిన ఎల్మకన్నె సర్పంచ్,పాలక వర్గం.

తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్17)ఃతాండూర్ మండలం ఎల్మకన్నె గ్రామ పంచాయతీ స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేసి గెలుపొందిన బ్యాగరి నరేష్,ఉప సర్పంచ్ బోయిని లాలప్ప,వార్డ్ సభ్యులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామంలోని అందరూ కలిసిమెలిసిగా ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. గ్రామానికి కావలసిన నిధులను నేను సమకూరుస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కావలసిన ప్రణాళికలను నివేదికలను తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు- పేదల హరివిల్లు: షేక్ జహంగీర్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17):కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లు పేదల హరివిల్లు అని జిహెచ్ఎంసి జల్ పల్లి కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ అన్నారు. ఈ మేరకు బుధవారం జల్ పల్లి శ్రీరామ కాలనీలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న త్రిముఖే విట్టల్ నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ జహంగీర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదలు తమ సొంతింటి కలను సహకారం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శేరిగూడ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించిన ఎన్నికల అధికారిపై చర్యలు తీసుకోవాలి

### సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థి అక్కను పోలింగ్ అధికారిగా ఎలా నియమిస్తారు - శేరిగూడ సర్పంచ్ అభ్యర్థులు చీర మౌనిక, గంగాభవాని





శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 17) శంకరపల్లి మండలం చేరిగూడ సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నికల నిర్వహించిన పోలింగ్ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శేరిగూడ సర్పంచ్ అభ్యర్థులు చీర మౌనిక, గంగా భవానీలు అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోలు కలిసి పోలింగ్ అధికారి నవనితపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిగూడలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థి అక్కను అక్కడ పోలింగ్అధికారిగా ఎలా నియమిస్తారని వారు ప్రశ్నించారు. ఎన్నికల పోలింగ్ అధికారి నవనీత ఓటర్లను మభ్యపెట్టి ఆమె చెల్లెలికి ఓట్లు వేయించిందని వారి ఆవేదన వ్యక్తం చేశారు. పోలింగ్ అధికారి నవనితను ఎన్నికల పోలింగ్ అధికారిగా నియమించడం, ఆమెకు ఏలా ఆర్డర్ ఇచ్చారు అని వారు ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల్లో పోలింగ్ అధికారి ఇష్టానుసారం వ్యవహరించిందని అన్నారు. ఈ విషయంపై తాము జిల్లా కలెక్టర్ ను, ఆర్డీవోను కలిసి ఈ విషయం వారి దృష్టికి తీసుకొచ్చామని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు పోలింగ్ అధికారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తాము న్యాయస్థానాల కూడా ఆశ్రయిస్తామని తెలిపారు.

# బురదజల్లె ప్రయత్నం మానుకోవాలి

### డీసీసీ ఉపాధ్యక్షులు పడాల రాములు



చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 17) ః ముడిమ్యాల కాంగ్రెస్ నాయకులు నా రాజకీయ జీవితం దెబ్బతీయాలని చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు ఆరోపించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ..ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థికి మద్దతు తెలిపి అతని తరుపున ప్రచారం చేయడం జరిగిందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీలు, పార్టీ గుర్తులు ఉండవని, అభ్యర్థులు ముఖ్యమని తెలిపారు. తనకు నచ్చిన వ్యక్తికి మద్దతు తెలిపానని చెప్పారు. ముడిమ్యాల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేశావని ఆరోపణలు చేయడం సిగ్గు చేటానన్నారు. నన్ను రాజకీయ ఎదగనివ్వకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లా పదవిలో ఉన్న తనను గ్రామ స్థాయి నాయకులు పార్టీని నుంచి సస్పెండ్ చేస్తున్నామని చెప్పడం సిగ్గు చేటన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేయాలంటే డీసీసీ అధ్యక్షులకు అధికారం ఉంటుందని, గ్రామస్థాయి నాయకులకు ఎక్కడిదని ప్రశ్నించారు. నాపై మరోమారు ఇలాంటి ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉంటానని, పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.

## నష్టపరిహారం ప్రకటించకుండానే కూల్చివేతలు చేయడాన్ని ఖండిస్తున్నాం : బిజెపి నాయకులు కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఉషా ముల్లపూడి కమాన్ నుండి గాజులరామారం వెళ్లే ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ సందర్భంగా ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ రహదారి పైన ప్రజలకు నష్టపరిహారం ప్రకటించకుండానే ఇండ్లు షాపులను స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు దౌర్జన్యంగా కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి కూల్చివేతలను అడ్డుకొని నిలదీశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ కనీసం సామాను తీసుకునే వెసులుబాటు కల్పించకుండా దుర్మార్గంగా కులగొట్టడం చాలా బాధాకరం అన్నారు. పెద్దోడికి ఒక న్యాయం పేదోడికి ఒక న్యాయం అనే విధంగా తులసి వనం దగ్గర కూలగొట్టకుండా వారికి సర్దుకునే అవకాశం ఇచ్చి పేదోడి దగ్గర మాత్రం ప్రజా ప్రతినిధులు దగ్గరుండి కులగొట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజాప్రతినిధులు తెలపాలన్నారు. నిజాంపేట్ వరకు ఉన్న హై టెన్షన్ లైన్ విస్తరణ చేయకుండా కేవలం ఈ రోడ్డు మాత్రమే విస్తరణ చేయడం వెనుక ఎవరి ఆస్తులను కాపాడడం కోసం , ఆస్తుల ధరలు పెంచుకోవడం కోసం చేస్తున్నారని మండిపడ్డారు.. వెంటనే ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని కూల్చి వేసిన వాటికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని లేని పక్షంలో బాధితులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, కేశవరావు, నాయకులు సురేష్, రాజు, అంజన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య

### ★నాలుగు రోజులలో రెండు హత్యలు

### ★వరుస హత్యలతో భయాందోళనకు గురవుతున్న ప్రజలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17): బాలాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో యువకుడి దారుణ హత్య జరిగింది. గత మూడు రోజుల క్రితం పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ హత్య జరగగా, తాజాగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం హత్య జరిగింది.రాచకొండ కమిషనరేట్ పరిధిలో వరుస హత్యలతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బాలాపూర్ పోలీసుస్టేషన్ పరిధి రాయల్ కాలనీలో నివసించే బర్మా దేశానికీ చెందిన 20 సంవత్సరాల ముర్షీద్ అనే యువకుడిని తోటి స్నేహితుడే వెంట తెచ్చుకొన్న కత్తితో కడుపులో, వీపు భాగంలో పొడిచి అతిదారుణంగా హత్య చేశాడు. మత్తు సేవించిన అనంతరం ఇద్దరి మధ్య జరిగిన చిన్నపాటి తగాదా కారణంగా హత్య చేసినట్లు విశ్వసనీయ సమాచారం. జీహెచ్ఎంసీ జల్ పల్లి సర్కిల్ పరిధిలో నాలుగు రోజుల వ్యవధిలో రెండు హత్యలు జరగడం స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రోజురోజుకు భయం లేకుండా వ్యవహరిస్తోన్న దుండగులను కఠినంగా శిక్షించాలని పలువురు కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 100 డయల్ సమాచారంతో ఘటన స్థలానికి చేరుకొన్న బాలాపూర్ ఠాణా ఇన్స్పెక్టర్ ఎం. సుధాకర్, మహేశ్వరం పోలీస్ డివిజన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి క్లూస్ టీమ్తో ఆధారాలు సేకరించి, పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొన్న తరువాతే హత్యకు గల కారణాలు తెలుస్తాయని బాలాపూర్ ఠాణా ఇన్స్పెక్టర్ ఎం. సుధాకర్ మీడియా కు తెలిపారు.

# ‘ఇళ్ళు కట్టుకునేందుకు క్లియరెన్సు ఇవ్వండి!’

### పెద చెరువు పట్టాభూముల ప్లాట్ల ముంపు బాధితుల ధర్నా!

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః పెద చెరువు పట్టాభూముల ప్లాట్ల ముంపు బాధితులు ఇందిరాపార్కు వద్ద ఆందోళన నిర్వహించారు. ధర్నాలో పెద్ద సంఖ్యలో వివిధ ప్లాట్ల యమమానులు పాల్గొన్నారు. 20మందికి పైగా వెంచర్స్ నుండి సుమారు 2-3 వేల మంది ప్లాట్ల ఓనర్లు గత రెండు దశాబ్దాలుగా కొన్న ఇళ్ళపట్టాలకు ప్రభుత్వం అనుమతించకపోవడంతో ఇళ్ళు కట్టుకోలేక బాధపడుతున్నారు. ఆర్థికంగా, మానసికంగా బాధపడుతున్న మధ్యతరగతి,పేద ప్లాట్ల ఓనర్లు తమ జీవితం భద్ర తపై వారు కన్నీరు మున్నీరు అవుతున్నారు. తమకు ప్రభుత్వం క్లియరన్స్ ఇచ్చి ఇళ్ళుకట్టుకురేలా అవకావం ఇవ్వాలని కోరుతున్నారు.సీం దీనిపై చొరవ తీసుకోవాలని బాధితులు కోరారు పెద్ద చెరువు ముంపు విస్తీర్ణము ఉన్న దస్తావేజులు ప్రకారం సవరించి,నియంత్రించి, డ్రైనేజీ నీటిప్రవాహాన్ని అరికట్టాలని, తమ ప్లాట్లలోకి నీళ్ళు రాకుండా చూడాలని కోరుతున్నారు. పెద్ద చెరువు నీటి ముంపు నుండితమ ప్లాట్లు బయటపడేలా చూడాలని సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని ప్లాట్లుకొన్న వారు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.ధర్నాలో 100 మందికి పైటా ప్లాట్ల ఓనర్లు పాల్గొన్నారు. స్వర్ణ శ్రీ, సాంబయ్య, సత్యనారాయణ, క్రిష్ణంరాజు, నర్సింగ్రావు



తదితరులు ధర్నాను సమన్వయం చేసారు.నాలాలను శుభ్రం చేయడానికి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. పెదచెరువుకు సరైన ఆనకట్ట ను ఏర్పాటు చేయాలని కోరారు.

# ఎస్ పీ నగర్‌లో స్ట్రాం వాటర్ డ్రైన్ పనులు పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నూత నంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పను లను బుధవారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలిం చారు. తొలుత సర్దార్ పటేల్ నగర్ లో 18 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ వరద నీటి ముంపు సమస్యలు నివారించడానికి సర్దార్ పటేల్ నగర్ లో అనేక పనులు పూర్తి చేశామన్నారు. భారీ వర్షం పడిన సమయంలో వీధి నెంబర్ 4లో సైతం రోడ్డు పైన ఉన్న కొన్ని ఇళ్లలోకి నీరు వస్తుండడంతో సమస్య తిరిగి ఉత్పన్నం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టామని తెలిపారు. తాము చేపట్టిన అభివృద్ధి పనుల కు వరద నీటి ముంపు సమస్యలు ఈ కాలనీ లో చాలావరకు తగ్గాయన్నారు. అనంతరం కార్పొరేటర్, బాలసరస్వతి నగర్, మారుతీన గర్ కాలనీలలో పర్యటించి ఇక్కడ నూతనం గా చేపడుతున్న బోర్ వెల్, బోర్ వెల్ మర మ్మత్తుల పనులను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్,ఏఈ నవీన్, స్థానికులు రమేష్, షాలిని, బుజ్జి, నవీ న్, రాములు, శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ ప్రమాణస్వీకారంతోనే అధికారం

**● నియామక పత్రంతో సర్పంచ్‌గా గుర్తింపు మాత్రమే ● ప్రమాణస్వీకారం రోజు నుంచే పదవీ కాలం లెక్కింపు**

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 17):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు పదవీ ప్రమాణస్వీకారం ఎంతో ప్రధానమైనది. గెలుపొందిన వారు పదవీ ప్రమాణం చేస్తేనే సాంకేతికంగా అధికారాన్ని పొందుతారని పంచాయతీరాజ్ చట్టం చెబుతోంది. మూడు విడతలుగా జరిగిన ఎన్నికల్లో అదే రోజు ఓట్ల లెక్కింపు అనంతరం గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు అప్పటికప్పుడే ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నియామక పత్రాలు అందించారు. ఈ నియామక పత్రాలు వారు గెలిచినట్లు గుర్తింపుగా మాత్రమే పనికి వస్తాయి తప్ప వీటితో సాంకేతికంగా అధికారం వారికి రాదు. ఇందుకు పంచాయతీరాజ్ చట్టంలో అధికార బదిలీకి కొన్ని నిబంధనలను రూపొందించారు. మొదట గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎజెండాతో కూడిన రిజిస్టర్‌ను గెలుపొందిన వారి ఇంటికి పంచాయతీ కార్యదర్శి పంపించి సంతకాలు చేయిస్తారు.

ఈ నెల 22న నూతన సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం ఈ నెల 22న నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం అనంతరం మొదటి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఏజెండా రిజిస్టర్‌లో పేర్కొంటారు. ప్రమాణస్వీకారం రోజున ప్రభుత్వం నుంచి వచ్చే ప్రమాణ పత్రంలోని సమాచారాన్ని గెలుపొందిన వారితో పంచాయతీ కార్యదర్శి లేదా గ్రామ ప్రత్యేకాధికారి చదివించి ప్రమాణం చేయిస్తారు. అనంతరం సమావేశ రిజిస్టర్‌లో సంతకం చేయడం ద్వారా సాంకేతికంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు అధికారాలు వస్తాయి. ఆ తర్వాత మొదటి పాలక మండలి సమావేశ మినిట్స్, తీర్మానం రిజిస్టర్‌లో సంతకాలు చేస్తారు. ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజు నుంచి సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్‌ను అందించేందుకు నమూనా సంతకాలను తీసుకొని ఎస్‌టీవో బ్యాంకు, ఎంపీడీవో కార్యాలయాలకు పంపిస్తారు.

ఒక వేళ ప్రమాణస్వీకారానికి సర్పంచ్ అందుబాటులో లేకపోతే వచ్చిన వారు సంతకాలు చేసి తర్వాత సర్పంచ్ సంతకం చేయిస్తారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22న ప్రమాణస్వీకారం చేయనుండటంతో ఆ రోజు నుంచే పాలక మండలి అధికారంలోకి వచ్చినట్లుగా పరిగణిస్తూ ఐదేళ్ల పదవీ కాలాన్ని లెక్కిస్తారు.



ఉడిమేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయం

# కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తమ తమ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**● కాంగ్రెస్ పార్టీ నేతల డాంకీ లకు భయపడొద్దు ● రాజ్యాంగ బద్దంగా వచ్చే నిధులను ఎవరూ ఆపలేరు ● తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడి**

**తాండూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)**: తాండూరు నియోజకవర్గం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, మెంబర్స్ గ్రామాల అభివృద్ధి కోసం ముందుకు సాగుతూ, తమ తమ గ్రామాలను ఆదర్శగ్రామాలుగా తీర్చి దిద్దాలి అని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని తన నివాసంలో బుధవారం సాయంత్రం నాడు నియోజక వర్గం లో ని వివిధ గ్రామాలకు నూతనంగా ఎన్నికైన బి ఆర్ ఎస్ పార్టీ కీ చెందిన సర్పంచ్ లను సన్మానం చేశారు.ఈ సందర్భంగా పైలెట్ మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ నేతల బెదిరిం పులకు భయపడవద్దు అని తాను, మన పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు. గ్రామాలకు వచ్చే నిధులను ఎవరూ ఆపలేరు అని అన్నారు. రాజ్యాంగ బద్దంగా వచ్చే నిధులు నేరుగా గ్రామాలకు వస్తాయి అని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తాండూరు, పెద్దేముల్. బషీరాబాద్. యాలల, మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, కోహీర్ శ్రీనివాస్ యాదవ్, నర్సి రెడ్డి, రవీందర్ రెడ్డి.తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు .





# కొమురవెల్లి మల్లన్న దర్శించిన సామల సందీప్ రెడ్డి...

**భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)** : సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న స్వామిని పోచారం సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. స్వామివారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, పోచారం సర్కిల్ ప్రజల ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రార్థించారు. అనంతరం మిత్రులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పరిసరాల్లో శ్రద్ధగా ఏర్పాట్లు చేసిన దేవస్థాన అధికారులను సందీప్ రెడ్డి అభినందించారు. సందీప్‌తో పాటు ఆలయ ధర్మకర్తలు, ఎస్‌వైఆర్ సభ్యులు, టీం ఎస్ఎస్ఆర్ సభ్యులు మరియు పలువురు నాయకులు కూడా స్వామివారిని దర్శించుకున్నారు.




# రెండోసారి మైలారం సర్పంచ్‌గా అధికారం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

**● గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడుపుతా ● గ్రామ సర్పంచ్ దేవేందర్ శాంతి బాయి**



**ధారూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 17):** మండల పరిధిలోని మైలారం గ్రామ సర్పంచ్‌గా దేవేందర్ విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా దేవేందర్ బీఆర్ఎస్ పార్టీకి పనిచేస్తూ తన సతీమణి శాంతిబాయిని సర్పంచ్‌గా తన సొంత గ్రామం మైలారం లో పోటీ చేయించి విజయం సాధించారు. గతంలో కూడా అతని తండ్రి బాబ్యానాయక్ సర్పంచ్‌గా ఉండి ప్రజలకు విశేష సేవలు అందించడంతో ప్రజలు తిరిగి దేవేందర్ కుటుంబానికే అధికారాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.... ప్రజలు తమకు తిరిగి అవకాశం ఇచ్చినందుకు గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటాను అని ఆయన అన్నారు.గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఉంచుతానని అన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మల్కాపూర్ నూతన సర్పంచ్ సిరిగిరిట్ పండరి...

**● పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం ● తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**



ఎమ్మెల్యేను కలిసిన మల్కాపూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,తదితరులు.

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)**:తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన సిరిగిరిపేట్ పండరి, ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు బుధవారం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియాజేసి గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు.మల్కాపూర్ మేజర్ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే విధంగా పని చేయాలని సూచించారు. గ్రామ సమస్య పరిష్కారనికి ప్రణాళికలు సిద్ధం చేయండి నిధులు ఎన్నైనా వెచ్చిస్తానని తెలిపారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని సమీపంలోని కంపెనీలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.





# మూడవ విడత ఎన్నికల విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిషేధం :జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

పరిగి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః తుది (చివరి) విడత ఎన్నికల విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిషేధం విధించినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ అన్నారు. తుది విడత ఎన్నికల సందర్భంగా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామం సయ్యద్ పల్లి లోని పోలింగ్ కేంద్రాలను,బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ మాట్లాడుతూ...., మూడవ విడత ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు, ఇతర వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలు, నాయకులు మరియు అభ్యర్థులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.



# కోటపల్లి ప్రాజెక్టు నీటిని పంట పొలాలకు వదులాలి

- పంట పొలాలు ఎండి పోతున్నాయని ఎమ్మెల్సీకి రైతుల మొర
- జిల్లా కలెక్టర్‌ను సమస్యలు వివరించిన ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి



పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 17)ః కోటపల్లి ప్రాజెక్టు నీటిని పంట పోలాలకు నీరు వదులాలంటు బుదవారం మన్‌సాన్‌పల్లి గ్రామ రైతులు ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డితో మోర పెట్టడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఫోన్ ద్వార కోరాడు.బుదవారం పెద్దేముల్ మండలంలో నిర్వహించిన పలు కార్యక్రమంలో పాల్గోన్న మహేందర్‌రెడ్డికి మన్‌సాన్‌పల్లి గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్ గోపి నాయక్, మాణ్యనాయక్‌తో పాటు పలువురు కోటపల్లి ప్రాజెక్టు కాలువల మరమ్మత్తుల కారణంగా తమ పంటలకు నీటిని ఇరిగేషన్ అధికారులు నిలపివస్తున్నారని చెప్పారు.ఒకటి, రెండు రోజుల్లో ఇరిగేషన్ అధికారులు మన్‌సాన్‌పల్లి గ్రామంలో పర్యటించనున్నారని, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌కు సమస్యను వివరించి తమ పంటలు ఎండిపోకుండ నీటిని విడుదల చేయించాలని రైతులు మహేందర్‌రెడ్డిని కోరారు.వెంటనే ఎమ్మెల్సీ స్పందించి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఫోన్ చేసి కాల్వల మరమ్మత్తుల నేపథ్యంలో పంట పోలాలు ఎండి పోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.మన్‌సాన్‌పల్లి గ్రామంలో చాల మంది గిరిజన రైతులు ఉన్నారని , వారి పంట దిగుబడులు వస్తున్న తరుణంలో నీరు అందకుంటే నష్టాపోతారన్నారు.రైతులు నష్ట పోకుండ మరి కోన్ని రోజులు పంటలకు నీటిని వదిలి ఆ తరువాత మరమ్మత్తులు చేసేల చుడాలని కలెక్టర్‌ను మహేందర్‌రెడ్డి కోరారు.అందుకు స్పందించిన కలెక్టర్ రైతులకు నష్టం జరుగకుండా చుస్తానని హామీ ఇచ్చారు.వారితో పాటు పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# గోపులారం ఉపసర్పంచ్‌గా నర్సనోల్ల జయంత్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 17) శంకరపల్లి మండలం గోపులారం గ్రామ ఉప సర్పంచ్ గా నర్సన్నోల్ల జయంత్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈనెల 14న జరిగిన సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల్లో జయంత్ గోపులారం గ్రామం ఒకటో వార్డు సభ్యుడుగా భారీ మెజార్టీతో గెలుపొందాడు. ఉప సర్పంచ్ గా వార్డు సభ్యులు అందరూ కలిసి జయంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జయంత్ మాట్లాడుతూ వార్డు సభ్యుడుగా, గ్రామ ఉపసర్పంచ్ గా నాకు అవకాశం ఇచ్చినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గోపులారం గ్రామ అభివృద్ధికి అందరితో కలిసి పనిచేస్తానని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని అనేక గ్రామాలలో యువతకు అవకాశం కల్పించినందుకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 17) ః గ్రామస్తులకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో రేగడి ఘనాపూర్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన తిప్పని మాదవిరాంరెడ్డి బుధవాం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. సర్పంచ్ దంపతులను ఎమ్మెల్యే శాలువతో సన్మానించి అభినందించారు. గ్రామస్తుల నమ్మకాన్ని వమ్మూ చేయకుండా గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. రేగడి ఘనాపూర్ గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. అదేవిధంగా హస్తేపూర్ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన జ్యోతిభూపాల్ బుధవారం చేవెళ్లలో సహకారం సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సర్పంచ్ దంపతులను ఆయన శాలువతో సన్మానించారు. హస్తేపూర్ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెకంట్‌రెడ్డి, చన్‌వెల్లి సర్పంచ్ గుండన్నగారి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మదుసూదన్‌గుప్త, రేగడి ఘనాపూర్ ఉప సర్పంచ్ ఈదులపల్లి మహేశ్వరిరాములు, మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ పాటి దామోదర్‌రెడ్డి, నర్సింహులు, రాజేష్, గ్రామస్తులు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

# గాజీపూర్ సర్పంచు ఎన్నికల్లో అక్రమాలపై ఫిర్యాదు

★ ఆర్ఓ రమేష్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి

★ కలెక్టర్, డీపీఓను కోరిన సర్పంచు అభ్యర్థి తలారీ సుశీల వీరప్ప




పెద్దేముల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః పెద్దేముల్ మండలం గాజీపూర్ సర్పంచు ఎన్నికల్లో అక్రమాలు, అవకతవకాలు చోటు చేసుకున్నాయని సర్పంచు అభ్యర్థి తలారీ సుశీల వీరప్ప ఆరోపించారు. ఈ మేరకు బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యా లయంలో కలెక్టర్ ప్రతీకై జైన్,డీపీఓ జయసుధకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం సుశీల వీరప్ప మాట్లాడుతూ... జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గాజీపూర్ గ్రామ సర్పంచు ఎన్నికపై తీవ్రమైన అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. గ్రామంలో మొత్తం 10 వార్డుల్లో 7 వార్డుల్లో బీఆర్ఎస్ బలపర్చిన వార్డు సభ్యులు 326 ఓట్ల లీడ్తో గెలిచారని చెప్పారు. సమీప కాంగ్రెస్ వార్డు సభ్యులు మూడు వార్డుల్లో కేవలం 49 ఓట్లు మాత్రమే వచ్చాయన్నారు. 300 క్రాస్ ఓటింగ్ జరిగిన 26 ఓట్ల మోజార్టీతో త లారీ సుశీల గెలుపోందాలని ధీమా వ్యక్తం చేశారు. కానీ సమీప కాంగ్రెస్ అభ్యర్ధి 53 ఓట్లతో గెలిచారని ఆరి రమేశ్ చెప్పడం హాస్యస్పదంగా ఉంద న్నారు. ఈ నెల 11వ తేదీ కౌటింగ్ రోజు మధ్యాహ్నం 01 గంటల నుంచి మధ్య హ్నం 2 గంటల వరకు ఆర్డ రమేశ్ వందశాతం రిగ్గింగ్కు పాల్పడినట్లు అనుమానం వ్యక్తం చేశారు. అదేరోజు రాత్రి సర్పంచు ఓట్ల లెక్కింపులో అవకత వకలు జరిగాయని, రీ కౌంటింగ్ చేయాలని ఆర్డను అడిగినా స్పందిచలేదని తెలిపారు. ముందుగా రీ కౌంటింగ్ చేస్తామని ఒప్పుకొని ఆ తర్వాత ఉన్నతా ధికారుల వద్దని చెప్పారని రీ కౌంటింగ్ చేయాలేదని పేర్కొన్నారు. ఆరోఓ ఏకపక్ష తీరుతో తీవ్రంగా నష్టపోయామన్నారు. కావున గాజీపూర్ సర్పంచు ఎన్నికపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్ల వీరేందరాచారి, దేవనూర్ మహేష్, వెంకట్లు ఉన్నారు.

# ముగిసిన మూడవ విడత పంచాయతీ ఎన్నికలు

**ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ , కౌంటింగ్ - మండలంలో హస్తం హవా**



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్17): మండలంలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 77.42 శాతం పోలింగ్ నమోదు అయినట్టు అధికారులు తెలిపారు. మండలంలో మొత్తం 14 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ స్థానాలకు ఒక సర్పంచ్ ఏకగ్రీవం కాగా 13 సర్పంచ్ స్థానాలకు 363 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కవాడిపల్లిలో కాంగ్రెస్ బలపరిచిన కులం ప్రసన్న రవీందర్ రెడ్డి 20 ఓట్లతో గెలుపొందారు. చిన్న రావిరాలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బాలకృష్ణ గౌడ్, అబ్దుల్లాపూర్ మెట్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మందుగల విజయ శ్రీశైలం గౌడ్ విన్నయ్యారు. గండి చెరువులో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి అక్క రవీందర్ రెడ్డి , లష్కర్ గూడలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి అల్లే అయిలయ్య, గుంతపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అంతటి హేమలత జంగయ్య గౌడ్, జాఫర్ గూడలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా, బండరావిరాలలో బీఆర్ఎస్ బలపరిచిన కందికంటి విజయకుమార్ గెరిపొందారు. అనాజ్ పూర్ లో బీఆర్ఎస్ బలపరిచిన రాచపాక నవనీత మహేష్ గెలుపొందగా.. బాటసింగారం ఎర్రవెల్లి గౌరీ శంకర్, ఇనామ్ గూడ లో దేశారం రాఘవేందర్ గౌడ్, బి ఆర్ ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. బలిజగూడ గ్రామంలో బిజెపి బలపరిచిన అభ్యర్థి మాధవి నవీన్ , మజీద్ పూర్ గ్రామంలో ఓపిడిఆర్ బలపరిచిన అభ్యర్థి మేడిపల్లి ప్రియ మొత్తం కాంగ్రెస్ 8 , బీఆర్ ఎస్4 , బీజే పీ 1, ఓపిడిఆర్ 1 అభ్యర్థులు విజయం సాధించారు.

# జీహెచ్ఎంసీ విలీనం మేడ్చల్‌కు నష్టం

**బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 17): రింగ్ రోడ్డు అవతల ఉన్న మేడ్చల్ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మేడ్చల్ బీజేపీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రజల అభిప్రాయం తీసుకోకుండానే తీసుకున్న ఈ నిర్ణయం అన్యాయమని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీగా ఉన్న మేడ్చల్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ఇప్పటికీ అనేక కాలనీలు, ప్రాంతాలు వెనుకబాటులోనే ఉన్నాయని, మేడ్చల్‌లో పెద్ద సంఖ్యలో వ్యవసాయం మీద ఆధారపడి జీవించే కర్షకులు, కూలీలు, కార్మికులు నివసిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో జీహెచ్ఎంసీ పరిధిలో విలీనం చేయడం వల్ల స్థానిక ప్రజలకు తగిన న్యాయం



జరగదని ఆమె స్పష్టం చేశారు.

జీహెచ్ఎంసీ పరిధిలో కలిపితే స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులు, అభివృద్ధి ప్రాధాన్యతలు దక్కే అవకాశాలు తగ్గిపోతాయని, ఫలితంగా మేడ్చల్ సమగ్ర అభివృద్ధి పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అంగీకారం లేకుండా ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా మేడ్చల్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయడం తగదని ఆమె పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మేడ్చల్ బీజేపీ నాయకులు మేడ్చల్ జీహెచ్ఎంసీ డివిజన్ డిప్యూటీ కమిషనర్ చంద్రప్రకాష్‌కు మేడ్చల్ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రూరల్ ఉపాధ్యక్షులు పాతూరి సుధాకర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జాకెట్ ప్రేమ దాస్, చెరువు కొమ్ము శ్రీనివాస్ గౌడ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# తిరుమలలో టీటీడీకి భారీ విరాళం

**రూ.3.50 కోట్ల విలువైన బ్లేడ్లను శ్రీవారి సేవకు అంకితం**



**శామీర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్,17):** తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) మేడ్చల్ నియోజకవర్గం నుంచి భారీ విరాళం అందింది. మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధి, కేశవరం గ్రామంలో ఉన్న సిల్వర్ మాక్స్ బ్లేడ్ కంపెనీ ఛైర్మన్ బొడుపల్లి శ్రీధర్ ఒక సంవత్సరానికి గాను రూ.3.50 కోట్ల విలువైన బ్లేడ్లను టీటీడీకి విరాళంగా అందజేశారు.బుధవారం తిరుమలలో నిర్వహించిన ఈ కార్యక్రమం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విరాళాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు అధికారికంగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయ ప్రతినిధులతో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విరాళదాతలు మాట్లాడుతూ,... శ్రీవారి సేవలో భాగస్వాములం కావడం గర్వకారణమని, భక్తుల సౌకర్యార్థం టీటీడీ నిర్వహించే కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. విరాళాన్ని స్వీకరించిన అనంతరం టీటీడీ అధికారులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, భక్తుల అవసరాల కోసం ఈ విరాళం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

# ఆధునిక మెళకువలతో కూరగాయల సాగు

- రైతు ఆదాయం పెంపే లక్ష్యం
- ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి
- ఇజ్రాయిల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ ముగింపు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్,17):** ఇజ్రాయిల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా “కూరగాయల సాగులో మెళకువలు” అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం బుధవారం జీడిమెట్లలో విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమాన్ని ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి నిర్వహించారు.

జీడిమెట్లలోని సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ వెజిటెబుల్స్ అండ్ ఫ్లవర్స్ లో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో కూరగాయల పెంపకంలో నిపుణులైన ఇజ్రాయిల్ ఎంబస్సీ అగ్రికల్చర్ అటాచ్ మాషావ్ ఉరి రాబిన్ స్టీన్, డ్యానిల్ హదాద్ (ఎంబస్సీ ఆఫ్ ఇజ్రాయిల్), జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీధర్ పాల్గొన్నారు. దేశంలోని 12 రాష్ట్రాల నుంచి 40 మంది ఉద్యానశాఖ అధికారులు ఈ శిక్షణకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి మాట్లా డుతూ,... ఇజ్రాయిల్ నిపుణులు అందించిన




ఆధునిక మెళకువలు కూరగాయల సాగులో ఉత్పాదకత పెంచడంలో ఎంతో ఉపయోగ ్ వడతాయంన్నారం. ముఖ్యంగా మట్టిరహిత కూరగాయల సాగు, బి ం ద ు ే స ద ్ య ం ప్రాముఖ్యత, నీటిలో కరిగే ఎరువుల యాజమాన్య పద్ధతులుపై విస్తృత అవగాహన కల్పించినట్లు తెలిపారు.




అలాగే వాతావరణానికి అనుగుణమైన వంగడాల ఎంపిక, కూరగాయల నిల్వకాలం పెంపుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంట కోత అనంతరం అనుసరించాల్సిన పద్ధతులు, నులిపురుగుల నివారణకు తీసుకోవాల్సిన సూచనలుపై నిపుణులు సమగ్రంగా వివరించారు.

మూడు రోజుల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన ఉద్యానశాఖ అధికారులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక సాంకేతికత రైతు పొలాలకు చేరి, కూరగాయల సాగులో స్థిరమైన ఆదాయం సాధ్యమవుతుందనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేశారు.

# మాదక ద్రవ్యాల మత్తులో యువత పడొద్దు

**కీసర సీఐ ఆంజనేయులు**




కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17):మాదక ద్రవ్యాల మత్తులో పడి యువత బంగారు భవిష్యత్తును బలి చేసుకోవద్దని కీసర సిఐ అర్కపల్లి ఆంజనేయులు పేర్కొన్నారు. కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాల్లో నార్కోటిక్ డ్రగ్స్, సైబర్ క్రైమ్, మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐ ఆంజనేయులు మాట్లాడుతూ... యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత భయంకర వ్యసనమన్నారు. దీనిని తరిమి కొట్టాల్సిన బాధ్యత యువత, విద్యార్థు లపై ఉందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వాడకంతో విచక్షణ కోల్పోతారని, ఏం చేస్తున్నారో కూడా వారికి తెలియదని అన్నారు. డ్రగ్స్ మాఫియా యువతను టార్గెట్ చేసుకునే చాపకింద నీరులా తమ వ్యాపారాన్ని విస్తరిస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని పేర్కొన్నారు. అనంతరం ఎస్సై హరి ప్రసాద్ మాట్లాడుతూ మారుతున్న కాలంలో పాటు యువత సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సైబర్ నేరగాళ్లు ఫ్రాడ్ కాల్స్ చేసి అకౌంట్స్ లోని నగదును తస్కరించడమే కాకుండా ఫోటోల మార్ఫింగ్స్‌తో బ్లాక్మెల్ చేసే అవకాశాలు ఉంటాయని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థులు పాఠ్య దశలోనే ఆదర్శవంతమైన బాటలు వేసుకోవాలని వ్యసనాల బరిలో పడి విలువైన జీవితాలను పాడుచేసుకోవదన్నారు. చట్టాల అమలుకు పోలీసులు ఎప్పుడు సిద్ధంగా ఉన్నారని ఎలాంటి సమస్యలైన సంప్రదించాలని విద్యార్థులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ఎండి.మధార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# సత్వర సేవలతోనే ప్రజల నమ్మకం పెంపు....

- కీసర పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన మల్కాజ్‌గిరి డీసీపీ శ్రీధర్
- ఫిర్యాదుదారుడికి న్యాయం చేరాలన్నదే లక్ష్యం
- డీసీపీ శ్రీధర్

**కీసర, మేజర్ న్యూస్(డిసెంబర్ 17):** ప్రజలకు స్నేహపూర్వకంగా, నాణ్యమైన మరియు సత్వర పోలీస్ సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ మల్కాజ్‌గిరి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సి.హెచ్. శ్రీధర్, ఐపీఎస్ బుధవారం కీసర పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని అన్ని వర్టికల్స్ సిబ్బంది, రిసెప్షన్ కానిస్టేబుల్, సబ్ఇన్‌స్పెక్టర్లతో సమావేశమై విధుల నిర్వహణ, ప్రజలతో వ్యవహరించే తీరు, ఫిర్యాదుల స్వీకరణ విధానాలపై సమగ్రంగా సమీక్షించారు. స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను సవివరంగా పరిశీలించిన డీసీపీ, ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం చేరేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీస్ శాఖ యొక్క ప్రధాన ధ్యేయంగా ఉండాలని స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌కు సూచనలు చేశారు.అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విని, చట్టపరమైన పరిధిలో సత్వర పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల నమోదు నుంచి విచారణ, పరిష్కారం వరకు పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీసీపీ, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖపై విశ్వాసం మరింత పెంపొందించేలా సిబ్బంది నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు.

# రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాలి

**● ఇంకా 38.40 శాతం లబ్ధిదారుల ఈ-కేవైసీ పెండింగ్ ● జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 17):** జిల్లాలోని సమస్త రేషన్ కార్డు లబ్ధిదారులకు జిల్లా పౌరసరఫరాల శాఖ కీలక సూచనలు చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రేషన్ కార్డులో నమోదై ఉన్న ప్రతి లబ్ధిదారుడు వేలిముద్ర ఆధారంగా ఈ-కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయాల్సి ఉందని బుధవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ%-%కేవైసీ పూర్తి చేయని లబ్ధిదారులకు రానున్న రోజుల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని తెలిపారు.

జిల్లాలో మొత్తం 6,01,369 రేషన్ కార్డులు ఉండగా, వాటిలోని 21,28,304 మంది లబ్ధిదారులకు గాను ఇప్పటివరకు 13,11,464 మంది (61.6 శాతం) మాత్రమే ఈ%-%కేవైసీ పూర్తి చేసుకున్నారని వివరించారు. ఇంకా 8,46,840 మంది (38.40 శాతం) లబ్ధిదారులు ఈ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉన్నదని తెలిపారు.

కావున, జిల్లాలో మిగిలిన 8,46,840 మంది రేషన్ కార్డు లబ్ధిదారులు, 5 సంవత్సరాల వయస్సు పూర్తిచేసుకున్న వారు తమ నివాసానికి సమీపంలో ఉన్న ఫెయిర్ ప్రైస్ షాపు / రేషన్ షాపుకు వెళ్లి తప్పనిసరిగా తమ ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని కోరడమైనది. 5 సంవత్సరాల వయస్సు పూర్తి కాని పిల్లలకు ఈ-కేవైసీ నుండి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేశారు.



ఇక ఫెయిర్ ప్రైస్ (రేషన్) షాపు డీలర్లు తమ రేషన్ షాపులను నిరంతరం తెరిచి ఉంచి, లబ్ధిదారులకు ఈ-కేవైసీ పూర్తి చేయడంలో పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఈ అంశంపై రేషన్ షాపుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి రేషన్ కార్డుదారుడు సద్వినియోగం చేసుకుని, ఈ-కేవైసీని తక్షణమే పూర్తి చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కరాటేలో మెరిసిన ఐరిస్ ఫ్లోరెట్స్ విద్యార్థులు

**అంతర్జాతీయ స్థాయి పోటీలో పతకాలతో ఘన విజయం**

శామిర్ పేట, మేజర్ న్యూస్(డిసెంబర్,17):

తూముకుంటలోని ఐరిస్ ఫ్లోరెట్స్ ది హ్యాపీ ప్లే స్కూల్ విద్యార్థులు కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభను ప్రదర్శిస్తూ పతకాలతో మెరిశారు. స్కైలైన్ షోటోకాన్ స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, కోచ్ ఏ. హరిప్రసాద్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన ఈ విద్యార్థులు 5వ అంతర్జాతీయ హుయాన్ చుంగ్ ఇండియా %-% జాతీయ స్థాయి కుంగ్-ఫూ & కరాటే ఓపెన్ చాంపియన్‌షిప్ 2025%-%26లో పాల్గొని విశేష విజయాలు సాధించారు.



గత ఆదివారం నిర్వహించిన ఈ పోటీల్లో కటా విభాగంలో పాల్గొన్న విద్యార్థులు తమ నైపుణ్యం, సమన్వయం, క్రమశిక్షణతో కూడిన ప్రదర్శనతో న్యాయనిర్ణేతలు, ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. చిన్న వయసులోనే నిరంతర సాధన, అంకితభావం, కఠిన శ్రమలే ఈ విజయాలకు ప్రధాన కారణమని అకాడమీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా ఐరిస్ ఫ్లోరెట్స్ డైరెక్టర్ రవీందర్, ప్రిన్సిపల్ అపర్ణ విద్యార్థులను అభినందించారు. కరాటే వంటి యుద్ధకళల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, మానసిక బలం పెరుగుతాయని వారు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో మరింత ఉన్నత విజయాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు ఇలా ఉన్నారు. శ్రీవల్లి బంగారు పతకం సాధించగా, మాన్విత్, సుమిత్ర, చార్విక్ వెండి పతకాలు గెలుచుకున్నారు. అలాగే జశ్వంత్, రోహిత్, రితిక్ కాంస్య పతకాలతో సత్తా చాటారు. విద్యార్థుల ఘన విజయాలపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కరాటే కోచ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ, రాబోయే పోటీల్లో మరిన్ని పతకాలు సాధించి పాఠశాలకు, ప్రాంతానికి గౌరవం తీసుకురావాలని శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సేవలు ఒకేచోట

**● కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి స్పష్టమైన దిశానిర్దేశం ● జిల్లా పరిషత్ భవనంలో రిజిస్ట్రేషన్, రెవెన్యూ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్,17):

ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగంగా అందించాలనే లక్ష్యంతో మేడ్చల్ మండలంలోని జిల్లా పరిషత్ సీఈఓ కార్యాలయ భవనాన్ని జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్, మండల తహసీల్దార్ కార్యాలయాలకు కేటాయించేందుకు మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు.

పరిశీలనలో భాగంగా ప్రస్తుతం ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలోని మొదటి అంతస్తులో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గ్రౌండ్ ఫ్లోర్‌లో, అలాగే ప్రక్కనే ఉన్న ఎంపీడీఓ కార్యాలయాన్ని మండల తహసీల్దార్ కార్యాలయానికి కేటాయించే అంశాన్ని కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,... జిల్లా పరిషత్ కార్యాలయంలోని రెండో అంతస్తు భవనానికి పైకప్పు స్లాబ్ నిర్మాణానికి అయ్యే ఖర్చుపై అంచనాలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని పంచాయతీరాజ్ శాఖ ఏఈకి ఆదేశించారు. అలాగే కార్యాలయానికి ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలంలో జీ ప్లస్ వన్ కార్యాలయ భవన నిర్మాణానికి అయ్యే వ్యయంపై అంచనా నివేదికలు పంపాలని సూచించారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలోని గదులు, మీటింగ్ హాల్‌లు, ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని జిల్లా పరిషత్ సీఈఓ కాంతమ్మ కలెక్టర్‌కు చూపించి పూర్తి వివరాలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ శామీర్‌పేట మండలంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

## తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం యూత్ ఉపాధ్యక్షుడిగా పూస సాయి చరణ్ నియామకం

**● సాయి చరణ్‌కు నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు అంబటి సుధాకర్**




.పూస సాయి చరణ్‌కు నియమాకపత్రం అందజేస్తున్న దృశ్యం.

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)**: తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షునిగా పూస సాయి చరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యాలయంలో గడప శ్రీహరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పూస సాయి చరణ్ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా పూస సాయి చరణ్ ను నియమిస్తూ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు అంబటి సుధాకర్ నియామక ఉత్తర్వును పూస సాయి చరణ్ కు అందజేశారు. అనంతరం పూస సాయి చరణ్ మాట్లాడుతూ.. గంగపుత్ర సంఘం యువజన విభాగం బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. అలాగే గంగపుత్ర సంఘ యువజన విభాగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి సుధాకర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మేడిపల్లి మండల పరిధిలో నివాసం ఉంటున్న గంగపుత్ర సంఘం నూతన యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైన పూస సాయి చరణ్ ను సంఘం ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షుడు అంబటి సుధాకర్, శివరత్నం, మల్లేష్, బాలయ్య, ఆర్కే భగవాన్, రాంచందర్, హరి శంకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట్ డివిజన్లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు

**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :** చంపాపేట్ డివిజన్ పరిధిలోని పద్మనగర్ కాలనీ, కే.కే. ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, శానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపడుతున్నామని తెలిపారు. ఆయా పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ ఏ.ఈ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ శివ, వాటర్ వర్క్స్ మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీ హరి, పద్మనగర్ కాలనీ ప్రెసిడెంట్ కుంభం జయవర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి.సుధాకర్ రెడ్డి, ఎ. రామకృష్ణ, రావు, జై.శ్రీనివాస్ హరిరావు, బి.వెంకట్, వంశీ, వాసు, వి. వి. రెడ్డి, కే.కే ఎనక్లేవ్ ప్రెసిడెంట్ ఎస్.జంగారెడ్డి, సెక్రెటరీ రాజి రెడ్డి, శ్రీనివాస్ గుప్త, శ్రీనివాస్ రెడ్డి, బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక దృఢత్వం

**వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః**

బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సాహెబ్‌నగర్ లోని హనుమాన్ మందిరంలో పృధ్వీ గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకొని అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పోరేటర్, సామాజిక వేత్త గద్దె విజయ్‌నేత శబరి మల యాత్రకు బయలుదేరుతున్న స్వాములకు దేవదాస్ స్వామికి, అరుణ్‌స్వామి ఇతర స్వాములకు శాలువా, పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ధృఢత్వం కలుగుతుందని, 41 రోజుల పాటు నిష్టతో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసి అయ్యప్ప స్వామి దర్శనం కోసం బయలుదేరుతున్న స్వాములను సన్మానించుకోవడం ఆ భగవంతుని సేవ చేసినట్లుగా ఉందన్నారు.